www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -92 శుక్రవారం17 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దేశంలో డీ లిమిటేషన్ రాజకీయాలు !

**జూలై 16 (ప్రజావినికిడి):**
మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శతృవులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సీపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ




అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తంగా ఇప్పుడు బిజెపి గేమ్‌ప్లాన్ బాగా వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది.

--------------------

## ఇంద్రకీలాద్రిపై ఆషాఢ శోభ

### దుర్గమ్మకు సారె సమర్పించిన కలెక్టర్ దంపతులు

**విజయవాడ,జూలై 16 (ప్రజావినికిడి):**



ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలోని శ్రీ కనకదుర్గమ్మ వారిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ సారె సమర్పణ ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ దంపతులు ఇంద్రకీలాద్రికి విచ్చేసి అమ్మవారికి సంప్రదాయబద్ధంగా ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారిని అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆషాడ సార సమర్పించిన కలెక్టర్ దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు ప్రసాదాలు సమర్పించారు. ఆషాఢ మాస ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిలో భక్తుల సందడి కొనసాగుతుండగా, దేవస్థానం అధికారులు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.

## తెలంగాణలో ఆషాఢ బోనాల సందడి

### ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,జూలై 16 (ప్రజావినికిడి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక విశ్వాసానికి అద్దం పట్టే ఈ వేడుకల ప్రారంభం సందర్భంగా నగర ప్రజలకు, భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సామాజిక ఐక్యతకు ప్రతీక అని కొనియాడిన ఆయన.. భక్తుల నమ్మకాలకు, సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.20 కోట్ల నిధులను కేటాయించిందని గుర్తుచేశారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. త్సవాల నిర్వహణలో భాగంగా దేవాలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, నిరంతరాయ విద్యుత్, వైద్య సేవలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, కట్టుదిట్టమైన భద్రత, అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వేలాది ఆలయాల్లో భక్తుల రద్దీని తట్టుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారిక పర్యవేక్షణలో నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ బోనాల జాతరను విజయవంతం చేసేందుకు సర్వం సిద్ధమైంది.

## నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం

### 5 లక్షలకు 111 ప్రశ్నలు విక్రయం -సిబిఐ నివేదికలో వెలుగులోకి కీలక విషయాలు

**న్యూఢిల్లీ,జూలై 16(ప్రజావినికిడి):**
నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రసాయన శాస్త్ర ప్రశ్నపత్రాల సెట్లలోని 111 ప్రశ్నలను రూ.5 లక్షలకు విక్రయించినట్లు ఆధారాలు లభించాయని సీబీఐ తెలిపింది. ఈ మేరకు కేసు దర్యాప్తు వివరాలను ప్రత్యేక కోర్టుకు వెల్లడించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు శివరాజ్ రఘునాథ్ మోటేగావ్‌కర్ బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన నివేదికలో సీబీఐ పలు కీలక ఆధారాలను ప్రస్తావించింది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన శివరాజ్.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఔ÷ుం) ప్రశ్నపత్రాల రూపకల్పన కమిటీలో సభ్యుడైన పీవీ కులకర్ణి నుంచి నీట్ ప్రశ్నలను సేకరించినట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. కులకర్ణి నిర్వహించిన కోచింగ్ తరగతులకు శివరాజ్ కుమారుడు హాజరయ్యాడని పేర్కొంది. కేసు దర్యాప్తులో భాగంగా శివరాజ్ ఫోన్‌ను పరిశీలించగా.. అందులో 36 ఫొటోలు లభించినట్లు సీబీఐ తెలిపింది. వాటిలో చేతితో రాసిన 132 రసాయన శాస్త్ర ప్రశ్నలు ఉండగా.. అందులో 111 ప్రశ్నలు నీట్ యూజీ 2026 మాస్టర్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలినట్లు వెల్లడించింది. రసాయన శాస్త్ర ప్రశ్నలకు సంబంధించిన చేతిరాత నోట్స్ నిందితుడు రాసినవేనని తాము భావిస్తున్నట్లు కోర్టుకు సీబీఐ తెలిపింది. మే 3న జరిగిన నీట్ పరీక్షకు దాదాపు 10 రోజుల ముందు ఈ ఫొటోలు తీసినట్లుగా దర్యాప్తు సంస్థ గుర్తించింది. ఈ కేసులో




ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేయగా.. వారందరూ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నట్లు సీబీఐ తెలిపింది. పేపర్ లీకేజీ ఆరోపణల నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం జూన్ 21న మళ్లీ పరీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో నీట్- ప్రశ్నపత్రం లీక్ కేసులో సీబీఐ ఢిల్లీ కోర్టుకు కీలక వివరాలు వెల్లడించింది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు శివరాజ్ మోటెగావ్‌కర్ మొబైల్ ఫోన్‌లో 136 చేతిరాత ప్రశ్నల్లో 111 ప్రశ్నలు ఎన్‌టీఏ రూపొందించిన క్వశ్చన్ పేపర్ సెట్‌తో సరిపోలినట్లు సీబీఐ కోర్టుకు తెలిపింది.
లాతూర్‌లో రేణుకై కెమిస్ట్రీ క్లాసెస్ నిర్వహిస్తున్న శివరాజ్ మోటెగావ్‌కర్, 'మోటెగావ్‌కర్ సర్‌స్ ఆర్‌సీసీ' పేరుతో సుమారు 1.68 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్న యూట్యూబ్ ఛానెల్‌ను కూడా నిర్వహిస్తున్నాడు. అతను ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను సీబీఐ పరిశీలించగా, అందులో కెమిస్ట్రీకి సంబంధించిన 132 చేతిరాత ప్రశ్నలు ఉన్న 36 ఫొటోలు లభించాయి. వాటిలో ఐదు ఫొటోలు ఒకే విధంగా ఉండగా, మిగిలిన
ఫొటోల్లో ఉన్న చేతిరాత ప్రశ్నలు శివరాజ్ మోటెగావ్‌కర్ రాసినవేనని సీబీఐ భావిస్తోంది. సీబీఐ దర్యాప్తు ప్రకారం.. మే 3న జరిగిన నీట్-యూజీ 2026 పరీక్షకు దాదాపు 10 రోజుల ముందే, అంటే ఏప్రిల్ 23న శివరాజ్ మోటెగావ్‌కర్‌కు లీకైన ప్రశ్నలు అందినట్లు తెలుస్తోంది. లాతూర్‌కు చెందిన డాక్టర్ మనోజ్ శిరూరే, మాజీ ఎన్‌టీఏ ప్యానెల్ సభ్యుడు, రిటైర్డ్ కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణి ద్వారా ఈ ప్రశ్నలు మోటెగావ్‌కర్‌కు చేరినట్లు సీబీఐ తెలిపింది. ఇందుకోసం రూ.5 లక్షలు చెల్లించినట్లు కూడా ఆరోపించింది. ఈ కేసులో ఇప్పటికే మోటెగావ్‌కర్‌ను అరెస్టు చేసిన సీబీఐ, అతని బెయిల్‌ను వ్యతిరేకిస్తూ ఢిల్లీ కోర్టుకు సమర్పించిన నివేదికలో ఈ వివరాలను వెల్లడించింది. అలాగే, లీకైన ప్రశ్నపత్రం పీడీఎఫ్ కాపీలను టెలిగ్రామ్ ద్వారా రూ.10 లక్షలకు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పరీక్షకు కొన్ని వారాల ముందే 410 ప్రశ్నలతో కూడిన 150 పేజీల 'అంచనా ప్రశ్నపత్రం'ను కొంతమంది అభ్యర్థులకు అందించినట్లు సీబీఐ తెలిపింది. అందులోని సుమారు 120 ప్రశ్నలు నీట్-యూజీ 2026 కెమిస్ట్రీ ప్రశ్నపత్రంలో వచ్చిన ప్రశ్నలతో సరిపోలినట్లు దర్యాప్తులో తేలింది. దీంతో పరీక్షకు ముందే ప్రశ్నపత్రంలోని కీలక ప్రశ్నలు కొందరి చేతికి చేరినట్లు సీబీఐ దర్యాప్తులో గుర్తించింది.

----------------

## సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై ఆందోళన

### అతడిని కాపాడాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ,జూలై 16 (ప్రజావినికిడి):**
పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అతడి ఆరోగ్యాన్ని కాపాడాలని ఆదేశించింది. రెండు వారాలకుపైగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. దాంతో దిల్లీ హైకోర్టు జోక్యం చేసుకుంది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వ వైద్యుడి పర్యవేక్షణలో ఎటువంటి వైద్య చికిత్సలైనా అందించాలని గురువారం కేంద్రాన్ని ఆదేశించింది. ప్రతిపౌరుడి ప్రాణం అమూల్యమైంది. అలాంటి ప్రాణాలు కాపాడటానికి ప్రభుత్వాలు అన్ని ప్రయత్నాలు చేయాలని న్యాయస్థానం పేర్కొంది.



మరో 48 గంటలు ఈ నిరాహారదీక్ష ఇలాగే కొనసాగితే 59 ఏళ్ల వాంగ్‌చుక్ ప్రాణాలకు ప్రమాదం వాటిల్లొచ్చంటూ బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వాంగ్‌చుక్ గురించి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేసిన పిటిషనర్.. ఆయనకు బలవంతంగా ఆహారం అందించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. తాజా ఆదేశాలు జారీ చేసింది. 19 రోజులుగా వాంగ్‌చుక్ దీక్ష చేస్తున్నారు. ఇన్ని రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో ఆయన 9 కేజీల వరకు బరువు తగ్గారని వైద్యనిపుణులు చెప్తున్నారు. తాజాగా తన మద్దతుదారులను ఉద్దేశించి ఆయన ఒక వీడియో విడుదల చేశారు. నా ఆరోగ్యం క్షీణించిన మాట వాస్తవమే. కానీ అత్యంత ప్రమాదకర స్థితికేం దిగజారలేదు. నిరాహార దీక్ష విరమించాలని నన్ను అడగడానికి బదులు జులై 20న 'చలో సంసద్' పేరిట పార్లమెంట్ వరకు నిర్వహించే శాంతియుత మార్చ్‌లో భాగం కావాలని మద్దతుదారులను ఆయన కోరారు.

www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -92 శుక్రవారం17 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

**ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ**

**డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్**

**సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి**

**పార్టీలకు సమయం ఇవ్వాలని విన్నపం**



**న్యూఢిల్లీ, జూలై 16 (ప్రజావినికిడి):**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు.**మిగతా 2లో...**

## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

**9వ తరగతిలో మూడో భాషను ఆపేయాలన్న కోర్టు**

**ఇది విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచుతుందని వ్యాఖ్య**

**కొత్త భాషను 6వ తరగతిలోనే ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచన**

**తమిళనాడులో నవోదయ కేసు విచారణలో ఈ వ్యాఖ్యలు**




**న్యూఢిల్లీ, జూలై 16(ప్రజావినికిడి):**
9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి**మిగతా 2లో...**

## పట్టాలెక్కనున్న తొలి హైడ్రోజన్ రైలు

**నేడు జెండా ఊపి**

**ప్రారంభించనున్న ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, జూలై 16 (ప్రజావినికిడి):**
దేశంలో తొట్టతొలి హైడ్రోజన్ రైలు పట్టాలెక్కనున్నది. హర్యానాలోని జింద్ నుంచి ఆ రైలు ప్రారంభంకానున్నది. ప్రధాని మోదీ నేడు ఆ కొత్త రైలుకు పచ్చజెండా ఊపనున్నారు. హైడ్రోజన్ రైలు భారతీయ రైల్వే చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించనున్నది**మిగతా 2లో...**

# సీతారామను పూర్తి చేస్తాం



**గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం సస్యశ్యామలం**

**నీటిని మళ్లించి జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటాం**

**ప్రాజెక్టులు పూర్తి చేయకుండానే కెసిఆర్ డబ్బులు వృధా**

**సీతారామ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన మంత్రులు**

**ఖజనాపై భారం మోపారన్న డిప్యూటి సిఎం భట్టి**

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 16 ((ప్రజావినికిడి):**
గోదావరిలో ప్రవహిస్తున్న జలాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలనే సంకల్పంతోనే ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గోదావరి జలాలను మళ్లించడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాను పూర్తి స్థాయిలో సస్యశ్యామలం చేసి రైతాంగాన్ని ఆదుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఇటీవల**మిగతా 2లో...**

## కాలేజీ వ్యవహారంపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ సీరియస్

**హైదరాబాద్‌లోని ఓ కాలేజీలో ఇస్లామిక్ పాఠాల వివాదం**

**సీరియస్‌గా స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్**

**తెలంగాణ విద్యాశాఖ అధికారులకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ**

**రెండు వారాల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం**




**హైదరాబాద్, జూలై 16 (ప్రజావినికిడి):**
హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇస్లామిక్ మతపరమైన పాఠాలు, ప్రార్థనలను తప్పనిసరి చేశారన్న ఆరోపణలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపి, రెండు వారాల్లోగా 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' (ఏటీఆర్) సమర్పించాలని తెలంగాణ విద్యాశాఖ అధికారులకు, హైదరాబాద్ జిల్లా యంత్రాంగానికి నోటీసులు జారీ చేసింది.**మిగతా 2లో...**

## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**బిజినెస్ జాబితాను విడుదల చేసిన సెక్రటరీ జనరల్**



**న్యూఢిల్లీ, జూలై 16 (ప్రజావినికిడి):**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల**మిగతా 2లో...**

## ఈ నెల 22న తల్లికి వందనం

**అమరావతి, జూలై 16 (ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఈ పథకం అమలు, మార్గదర్శకాల కోసం పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గురువారం జీవో నెం.15, జీవో నెం.16 జారీ చేశారు. ఈ పథకం కోసం రూ.10,120.78 కోట్లు **మిగతా 2లో...**




# బోనమెత్తిన గోల్కొండ

**గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు**

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు**

**కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ పూజలు**

**వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ**

**హైదరాబాద్, జూలై 16(ప్రజావినికిడి):**
గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు**మిగతా 2లో...**



## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా**

**త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష**

**హైదరాబాద్, జూలై 16 (ప్రజావినికిడి):**
కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ **మిగతా 2లో...**



## జగన్నాథ రథయాత్రలో అపశృతి

**తొక్కిసలాటలో ఒకరు మృతి**

**వందమందకి పైగా భక్తులకు గాయాలు**



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాలేజీ వ్యవహారంపై ఎన్‌హెచ్ఆర్సీ సీరియస్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని సైదాబాద్ ప్రాంతంలో ఉన్న 'సక్సెస్ ది జూనియర్ కళాశాల' యాజమాన్యం విద్యార్థుల అధికారిక డైరీలలో ఇస్లామిక్ పాఠాలు, ప్రార్థనలను హోంవర్క్‌గా ఇస్తోందని ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదు అందింది. తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, యాజమాన్యం పదేపదే ఇందుకు పాల్పడుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై నిలదీయగా "పొరపాటున జరిగింది" అని యాజమాన్యం బదులిచ్చినప్పటికీ, వారు ఎటువంటి సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేదని ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన ఎన్‌హెచ్ఆర్సీ సభ్యుడు ప్రియాంక్ కనూంగో నేతృత్వంలోని ధర్మాసనం, ఈ ఆరోపణలు నిజమైతే ఇది విద్యార్థుల హక్కులను స్పష్టంగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడింది. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన విద్యావ్యవస్థలోని లౌకిక స్ఫూర్తికి విఘాతమని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్‌లకు నోటీసులు జారీ చేస్తూ, సమగ్ర నివేదిక కోరింది.

ఇదే పేరుతో ఉన్న 'సక్సెస్ స్కూల్' ప్రాథమిక పాఠశాలలో కూడా ఇటీవల ఇటువంటి వివాదమే చెలరేగింది. ఒక హిందూ విద్యార్థికి 'కల్మా'ను కంఠస్థం చేయాలని హోంవర్క్ ఇచ్చిన రెండో తరగతి ఉపాధ్యాయురాలిని అప్పట్లో యాజమాన్యం తొలగించింది. తాజా ఘటనతో విద్యాసంస్థల్లో మతపరమైన సున్నితత్వ అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

# పట్టాలెక్కనున్న తొలి హైడ్రోజన్ రైలు

మొదటిపేజీ తరువాయి

జింద్ నుంచి సోనిపట్ మధ్య ఆ రైలు నడవనున్నది. ఈ రెండు స్టేషన్ల మధ్య 89 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రైలులో మొత్తం 10 కోచ్‌లు ఉంటాయి. గరిష్టంగా 75 కిలోమీటర్ల వేగంతో వెళ్తుంది. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో దీన్ని డిజైన్ చేశారు. ఫ్యూయల్ సెల్ డీపీఆర్ఎస్ విధానంలో రైలు నడవనున్నది. 1200 కిలోవాట్ల ప్రొపల్షన్ సిస్టమ్ ఆ రైలుకు ఉంటుంది. 2025లో జింద్-సోనిపట మధ్య ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించారు. మే 22వ తేదీన 10 కోచ్‌ల హైడ్రోజన్ రైలు కోసం రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. హైడ్రోజన్ ట్రైన్ నెంబర్ 74010 జింద్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 7.40 నిమిషాలకు బయలుదేరుతుంది. ఆ తర్వాత సోనిపేట్‌కు 9.40 నిమిషాలకు చేరుకుంటుంది. ఫ్యూయల్ సెల్స్ ఆధారంగా హైడ్రోజన్ రైలు విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రియాక్షన్‌తో విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఆనోడ్‌పై హైడ్రోజన్, క్యాథోడ్‌పై ఆక్సిజన్ రియాక్ట్ అవుతుంది. ఆనోడ్‌లో హైడ్రోజన్ కణాలు.. ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లుగా విభజన అవుతాయి. ప్లాటినం ఉత్ప్రేరకం ఆధారంగా ప్రోటాన్లతో ఆక్సిజన్ కలిసి వాటర్‌గా మారుతుంది. ఈ విధానంలో రైలు ఇంజిన్ నడుస్తుంది. హైడ్రోజన్ రైళ్లను 2018లో తొలిసారి జర్మనీలో ప్రవేశపెట్టారు. ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టామ్ వీటిని డెవలప్ చేశాయి. ఈ రైలు కోసం జింద్‌లో హైడ్రోజన్ జనరేషన్, రీఫ్యూయలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. కంప్రెస్డ్ హైడ్రోజన్ గ్యాస్‌ను నిల్వ చేసేందుకు పెట్రోలియం శాఖ లైసెన్సు జారీ చేసింది. మొత్తం 12 స్టేషన్లలో రైలు ఆగుతుంది. జింద్ సిటీ, పాండు పిండర, లలిత్ ఖేరా, భంబేవా, ఇషాపూర్ ఖేరి, బూటానా, ఖంద్రాయి, గోహనా, రబ్రా, లాత్, మోహనా హర్యానా, భర్వాస్ని స్టేషన్లలో ఆ రైలు ఆగనున్నది. శిలాజ ఇంధనాల తరహాలో హైడ్రోజన్ మూడు రెట్ల శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అయితే

ప్రస్తుతం ఈ విశ్వంలో హైడ్రోజన్ ఎక్కువ స్థాయిలో లభిస్తుంది. దీన్ని ఇంధనంగా వాడితే, అది కేవలం నీటి ఆవిరిని, వేడిని మాత్రమే బై ప్రొడక్ట్స్‌గా రిలీజ్ చేస్తుందని చెబుతున్నారు. దీని వల్ల పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని భావిస్తున్నారు.

# సీతారామను పూర్తి చేస్తాం

మొదటిపేజీ తరువాయి

దేవాదుల ప్రాజెక్టును సందర్శించామని, నేడు సీతారామ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. తెలంగాణలో చివరి ప్రాజెక్టు అయిన సీతారామ ద్వారా గోదావరి నీటిని గరిష్టంగా సద్వినియోగం చేసుకుంటామని ప్రకటించారు. అశ్వాపురంలోని సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రాజెక్టు సందర్శన అనంతరం గోదావరి తీరంలో మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గతంలో సీతారామ ప్రాజెక్ట్ స్థానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 'దుమ్ముగూడెం రాజీవ్ సాగర్', 'రుద్రంకోట ఇందిరా సాగర్' ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రణాళికలు రూపొందించారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. అయితే, గత కేసీఆర్ ప్రభుత్వం రీ-డిజైనింగ్ పేరుతో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల వ్యయాన్ని భారీగా పెంచిందని విమర్శించారు. రీ-డిజైనింగ్ నెపంతో ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని ఏకంగా రూ. 24,000 కోట్లకు పెంచేసి ఖజానాపై అదనపు భారం మోపారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టులపై ఇప్పటికే భారీగా నిధులు ఖర్చు చేశారని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజాధనం ఇప్పటికే అధిక మొత్తంలో వ్యయం కావడం వల్ల ఇప్పుడు ఈ ప్రాజెక్టులను నిలిపివేయడం సాధ్యం కాదని, అందుకే వీటిని ఎలాగైనా పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టులో పెండింగ్‌లో ఉన్న మిగిలిన



పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన, అత్యంత త్వరితగతిన పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. గోదావరి జలాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు సీతారామ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహిస్తాం. గోదావరిపై చివరి ప్రాజెక్ట్ ఇది. దీనిపై ఆర్థిక భారం పడింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దుర్మార్గంగా ఆలోచించి బడ్జెట్ పెంచి ప్రాజెక్టును రీడిజైన్ చేశారు. గోదావరిపై జరుగుతున్న అక్రమాలపై ఆనాడు శాసనసభలో, బయట కూడా గళం విప్పాం. పెద్ద ఎత్తున ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలని సీఎం రేవంత్ పట్టుదలతో ఉన్నారు. ఇప్పటివరకు ఎంతమేర పనులు పూర్తయ్యాయో చూసేందుకు ఈ పర్యటన చేపట్టాం. ప్రజా ప్రభుత్వంలో ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా ప్రాజెక్టును పూర్తిచేస్తాం అని భట్టి విక్రమార్క అన్నారు. కేసీఆర్

హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమిషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు. సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు. సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కోనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఉద్ఘాటించారు. రాష్ట్రపాలన మొత్తం ఈ జిల్లా నుంచే కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

మొదటిపేజీ తరువాయి

బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

# 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

గురిచేస్తుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం విచారణ సందర్భంగా కోర్టు కీలకమైన మౌఖిక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడం సరికాదు. ఆ వయసులో విద్యార్థులు ఇప్పటికే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అటువంటి సమయంలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తారు? అవసరమైతే ఆరో తరగతి నుంచే దీని అమలు చేయండి" అని జస్టిస్ నాగరత్న కేంద్రానికి సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షల తాలూకు ఒత్తిడి ఎనిమిదో తరగతి నుంచే మొదలవుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న సీబీఎస్ఈ నూతన నిబంధనల ప్రకారం, 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండటం తప్పనిసరి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు, దీని అమలుపై స్టే ఇచ్చేందుకు మాత్రం అప్పట్లో నిరాకరించింది. తమిళనాడులో ద్విభాషా విధానం అమల్లో ఉన్న నేపథ్యంలో, నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కోర్టు ప్రత్యేకంగా ప్రస్తావించింది. త్రిభాషా సూత్రంలో హిందీ తప్పనిసరి కాదని, సంస్కృతం లేదా ఇతర ప్రాంతీయ భాషలను ప్రత్యామ్నాయాలుగా పరిశీలించవచ్చని పేర్కొంది. నవోదయ విద్యాలయాలకు భూ కేటాయింపులపై తగిన నిర్ణయం తీసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వానికి ఆగస్టు 11 వరకు సమయం ఇచ్చింది. ప్రస్తుత విచారణలో కోర్టు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ధర్మాసనం చేసిన మౌఖిక వ్యాఖ్యలు విద్యా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

మొదటిపేజీ తరువాయి

ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు. అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలోని అంశాలు, సమకాలీన సామాజిక, పరిపాలనా, ప్రజా విధానాలపై పవన్ కల్యాణ్‌తో గవర్నర్ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్థన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు. ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

# ఈ నెల 22న తల్లికి వందనం

మొదటిపేజీ తరువాయి

మంజూరు చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 42,70,802 మంది తల్లులకు, వారి 67,47,190 మంది పిల్లలకు లబ్ధి చేకూరనుంది. జులై 22వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నారు. విద్యార్థుల్లో డ్రాపౌట్లను తగ్గించి, వారి చదువులో తల్లుల భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తోంది. గత విద్యా సంవత్సరం (2025-26) నుంచి అమలవుతున్న ఈ పథకం కింద, 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పిల్లలను బడికి పంపుతున్న ప్రతి తల్లికి, వారి పిల్లల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఒక్కో బిడ్డకు ఏటా రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుంది.

# జగన్నాథ రథయాత్రలో అపశృతి

### తొక్కిసలాటలో ఒకరు మృతి

### వందమందికి పైగా భక్తులకు గాయాలు

**పూరీ, జూలై 16 (ప్రజావినికిడి):** ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. గ్రాండ్ రోడ్డులో రద్దీ విపరీతంగా పెరగడంతో తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో ఒకరు మరణించగా 100 మందికి పైగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, రద్దీ విపరీతంగా పెరగడంతో ఓ వ్యక్తికి ఊపిరాడక స్పృహ తప్పిపోయినట్టు తెలిసింది. వెంటనే ఆ వ్యక్తిని పూరీ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు అయితే, ఈ విషయంపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మరోవైపు, రద్దీ ఎక్కువైన ప్రాంతంలోని మిగిలిన వారిని సహాయక సిబ్బమది తక్షణం తరలించారు. సుమారు 120 మందిని ఆసుపత్రిలో చేర్చినట్టు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన నేపథ్యంలో రద్దీ నియంత్రణకు అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టినట్టు సమాచారం. ప్రపంచప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథుడి రథయాత్ర లక్షల మంది భక్తుల మధ్య గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే.

# 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

చేశారు. కేంద్ర ప్రభుత్వం 5 కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో కీలక సవరణలు చేపట్టనుంది. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుపై ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'పై తుది నిర్ణయం తీసుకోనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఓ-ూఓఇ రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సరికొత్త బిల్లులను ఈ సమావేశాల్లో తీసుకురానుంది. ూష్ట్రాలు సొంతంగా ఓ-ూఓఇ ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధుల వ్యయంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించనుంది. ఆగస్ట్ 13వ తేదీతో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

# బోనమెత్తిన గోల్కొండ

మొదటిపేజీ తరువాయి

చెల్లించుకున్నారు. సాంస్కృతిక కళాకారుల కోరిక మేరకు మంత్రి సురేఖ ఈరగోల చేతిలో ధరించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాడ బోనాల ఉత్సవాల బుక్ లెట్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరఫున రూ. 11 లక్షల చెక్కును ఇరువురు మంత్రులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో హైదరాబాద్ లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల సమర్పణతో ఎల్ నినో ప్రభావం తగ్గి, భూతల్లి శాంతించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద దేవాలయాతో పాటు, చిన్న చిన్న దేవాలయాలకు కూడా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆషాడ బోనాల ఉత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సంతోషంగా అమ్మవార్లను దర్శించుకుని వెళ్ళేలా సకల ఏర్పాట్లను చేసినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



# ఎపిలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

### సెప్టెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలతో ప్రారంభం




**అమరావతి జూలై 16 (ప్రజావినికిడి):)** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నాయి. తొలుత మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే ఈ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా ఏపీ సర్కార్ భావిస్తోంది. ఈ నెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రతిపక్ష నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు జోనల్ కోఆర్డినేటర్లు, పార్టీ నేతల సమావేశంలో టీడీపీ అగ్రనేతలు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఖాళీగా ఉన్న నియామక పదవులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం17 జులై 2026

# మెరిడియన్ పాఠశాలలో ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు శ్రీకారం







**ఉప్పల్,(ప్రజావినికిడి):**పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించాలనే లక్ష్యంతో మెరిడియన్ పాఠశాల, మెరిడియన్ పాఠశాలలో ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు శ్రీకారంపర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించాలనే లక్ష్యంతో మెరిడియన్ పాఠశాల, WOW (వెల్బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్)సంస్థ సహకారంతో ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్పు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం, వనరుల సంరక్షణ, పునర్వినియోగం యొక్క ప్రాముఖ్యతను పెంపొందించేందుకు విశేష కృషి చేస్తోంది. 5 కిలోలకుపైగా రీసైక్లింగ్ వ్యర్థాలను అందజేసే విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు "రీసైక్లింగ్ ఛాంపియన్" అవార్డు గెలుచుకునే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం, పరిశుభ్రతపై బాధ్యతాయుతమైన దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. సంస్థ సహకారంతో ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్పు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం, వనరుల సంరక్షణ, పునర్వినియోగం యొక్క ప్రాముఖ్యతను పెంపొందించేందుకు విశేష కృషి చేస్తోంది. 5 కిలోలకుపైగా రీసైక్లింగ్ వ్యర్థాలను అందజేసే విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు"రీసైక్లింగ్ ఛాంపియన్" అవార్డు గెలుచుకునే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం, పరిశుభ్రతపై బాధ్యతాయుతమైన దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది

# ఒడిస్సాలో పూరి జగన్నాథ్ స్వామి ని దర్శించుకున్న తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్



**హయత్ నగర్,(ప్రజావినికిడి):**
పూరి క్షేత్రంలో నేడు ప్రారంభం కానున్న రథయాత్ర 9 రోజులపాటు జరిగే ఈ ఉత్సవంలో లక్షలాది మంది భక్తులు పాల్గొని ఆ జగన్నాథుని దర్శించుకుంటారు. తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జగన్నాథ్ ని దర్శించుకున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలం శ్రీకాంత్, ముదిరాజ్ రుప్ల నాయక్,సిర్ర సాయిలు,గుండు నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు

# పాలమూరు ఎంపీ డీకే అరుణకు బాధితుల తరపున వినతిపత్రం

## మక్తగూడ గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
భారతదేశంలో అతిపెద్ద పెట్టుబడి కుంభకోణాలలో ఒకదానికి కేంద్ర బిందువుగా నిలిచిన పిఏసిఎల్ అనే సంస్థ లక్షలాదిమంది రైతులు, సామాన్య ప్రజల నుండి కొన్ని వేల కోట్లు అక్రమంగా వసూలు చేసి బాధితులను నట్టేట ముంచిన వైనం పట్ల రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండల పర్యటనలో భాగంగా గూడూరు గ్రామానికి విచ్చేసిన మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణకు (పిఏసిఎల్)స్కీమ్ బాధితుల తరపున వినతి పత్రం సమర్పించిన మక్తగూడ గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ,చాలామంది బాధితులు తమ పిల్లల భవిష్యత్తు కోసం వ్యాయా ప్రయాసలకు ఓర్చి డబ్బులు జమ చేసుకున్న వారికి వివరాల నమోదులో కొన్ని అవకతవకల వల్ల నేటికీ డబ్బు జమ కాలేదని మక్తగూడ గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ డీకే అరుణ ని కోరడం జరిగిందని తెలిపారు.

# ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ కృత్రిమ మేధ అనువర్తనాలపై అంతర్జాతీయ సదస్సు-2026



**అబిడ్స్,(ప్రజా వినికిడి):**
హైదరాబాద్ అబిడ్స్ స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ (అటానమస్), మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్), ఏవియానిక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో "ఎలక్ట్రానిక్ సిస్టమ్స్,కృత్రిమ మేధ అనువర్తనాలపై అంతర్జాతీయ సదస్సు2026" జులై 16 నుండి 18 వరకు నిర్వహించబడుతోంది. ఈ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం స్టాన్లీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పద్మభూషణ్ డా. వి.కె.సారస్వత్ (సభ్యులు,నీతి ఆయోగ్), సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం (వైస్ ఛాన్సలర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం),రాజాబాబు (పూర్వ డైరెక్టర్ జనరల్ మిస్సైల్స్, డిఆర్డీఓ), డా. జగన్నాథ్ నాయక్ (డైరెక్టర్ జనరల్, డిఆర్డీఓ), అనింద్య విశ్వాస్ (డైరెక్టర్,ఆర్ సిఐ. డిఆర్డీఓ), డా.బి.హెచ్.వి. ఎస్. నారాయణమూర్తి (వైస్ ఛాన్సలర్, పూణే),ఎం.జి.పి. ఎల్.నారాయణ (ఛైర్మన్, ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్), డా.ఎస్.కె.చౌదరి (పూర్వ డైరెక్టర్, డిఆర్డీఓ), కె.కృష్ణారావు (సెక్రటరీ & కరెస్పాండెంట్) తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ డా. వి.కె.సారస్వత్, సభ్యులు,నీతి ఆయోగ్, మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సిస్టమ్స్,కృత్రిమ మేధ అనువర్తనాలు నేటి ప్రపంచంలో అత్యంత సమకాలీన, విప్లవాత్మక అంశాలని పేర్కొన్నారు.

ప్రపంచం మొత్తం నాలుగవ పారిశ్రామిక విప్లవం దిశగా వేగంగా పయనిస్తోందని, ఈ విప్లవానికి ఎలక్ట్రానిక్ సిస్టమ్స్,కృత్రిమ మేధ,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్,క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలే ప్రధాన చోదక శక్తులని తెలిపారు. ఈ సాంకేతికతలు మన జీవన విధానాన్ని మాత్రమే కాకుండా పరిశ్రమలు, వైద్యరంగం, వ్యవసాయం, విద్యా వ్యవస్థలను సమూలంగా మార్చేస్తున్నాయని వివరించారు.

ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ ఆధునిక ప్రపంచానికి వెన్నెముక వంటివని, స్మార్ట్‌ఫోన్‌ల నుంచి ఉపగ్రహాల తయారీ వరకు, విద్యుత్ వాహనాల నుంచి అత్యాధునిక వైద్య పరికరాల వరకు ప్రతి రంగంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధ మానవ మేధస్సును అనుకరించే అత్యాధునిక సాంకేతికత అని, డేటాను విశ్లేషించడం, నిర్ణయాలు తీసుకోవడం, నమూనాలను గుర్తించడం, భవిష్యత్ పరిస్థితులను అంచనా వేయడం వంటి ప్రక్రియలను అత్యంత వేగంగా, సమర్థవంతంగా నిర్వహిస్తోందని వివరించారు.

వైద్యరంగంలో ూ× ఆధారిత వ్యాధి నిర్ధారణ, రోబోటిక్ శస్త్రచికిత్సలు, రోగుల ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థలు వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో సెన్సార్లు, డ్రోన్లు,AIఆధారిత విశ్లేషణ ద్వారా పంటల ఆరోగ్యం, నేల తేమ,నీటి వినియోగం, దిగుబడిని మెరుగుపరచడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు.

రవాణా రంగంలో స్వయంచాలక వాహనాలు, ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థలు, స్మార్ట్ నగరాల అభివృద్ధిలో AI మరియు ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాగే రక్షణ,అంతరిక్ష రంగాల్లో డ్రోన్లు, క్షిపణి మార్గదర్శక వ్యవస్థలు, రాడార్ సాంకేతికత, ఉపగ్రహ కమ్యూనికేషన్, స్వయంచాలక రక్షణ వ్యవస్థలు దేశ భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయని వివరించారు. భవిష్యత్తు అవకాశాలు ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, సెమీకండక్టర్ సాంకేతికతలు వంటి రంగాల్లోనే ఉన్నాయని ఆయన అన్నారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలను ఆశించే వారిగా కాకుండా, వినూత్న ఆవిష్కరణలకు నాయకత్వం వహించే పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ ప్రపంచం ప్రస్తుతం సాంకేతిక విప్లవం దిశగా అత్యంత వేగంగా పయనిస్తోందని పేర్కొన్నారు. ఒకప్పుడు కంప్యూటర్లు కేవలం గణనలకే పరిమితమయ్యేవని,అయితే నేడు అవి నేర్చుకోవడం, విశ్లేషించడం, నిర్ణయాలు తీసుకోవడం వంటి అత్యంత సంక్లిష్టమైన పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ విప్లవాత్మక మార్పుకు ప్రధాన కారణం కృత్రిమ మేధ అని పేర్కొన్నారు.

కృత్రిమ మేధ అనేది మానవ మేధస్సును అనుకరించే కంప్యూటర్ వ్యవస్థ అని, అనుభవాల నుంచి నేర్చుకోవడం, సమస్యలను పరిష్కరించడం, భాషను అర్థం చేసుకోవడం, చిత్రాలను గుర్తించడం, నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక మేధోపరమైన కార్యకలాపాలను ఏ ఎల్ సమర్థవంతంగా నిర్వహిస్తోందని వివరించారు. ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధ కలయిక నేడు అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీస్తోందని అన్నారు. వైద్యరంగంలో వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, ఎక్స్-రేలు,సీటీ స్కాన్లు,ఎంఆర్ఐ చిత్రాలను విశ్లేషించడం, రోబోటిక్ శస్త్రచికిత్సలు నిర్వహించడం, కొత్త ఔషధాల అభివృద్ధికి సహకరించడం వంటి అనేక విధాలుగా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టి.రాకేష్ రెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యుడు ఆర్. ప్రదీప్ రెడ్డి,డీన్ ప్రొఫెసర్ ఏ.వినయ్ బాబు, స్టాన్లీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.ఎల్. రాజు,మెథడిస్ట్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రభు జి. బెనకోప్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ.రమేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్‌లో ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

## హాజరైన మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ప్రజా ప్రతినిధులు





**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ పెంటయ్య, మురళీమోహన్ అప్పి,సుదీర్, ప్యాటఅశోక్,ఎప్పీ శివ,పినమోని గోపాల్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ లోహోటి,తంగడపల్లి శంకర్, మాజీ జెడ్పీటీసీ మంచిరేవుల సాయికృష్ణ,జయప్రకాష్,మురళి,గంగమణి సత్తయ్య,రవితేజతో పాటుపలువురునాయకులు,భక్తులు పాల్గొన్నారు. రథయాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం రథయాత్రలో భక్తులతో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళింగ కల్చరల్ కమిటీ నిర్వాహకులను అభినందించారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల స్థూపం పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఎంపీడీవో కార్యాలయం ఆవరణ తెలంగాణా జాయింట్ యాక్షన్ కమిటీ(టి జేఏసీ) ఆధ్వర్యంలో 19వ తేదీన నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ పోస్టర్ విడుదల చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబార్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్,మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి,గిరిజన ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్,శేఖర్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,రవి కుమార్ గుప్తా,అంబటి ప్రభాకర్,డంగు శ్రీనివాస్ యాదవ్,జాంగారి రవి,జేఏసీ నేతలు జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ.కరణకర్,నక్క బాలరాజు,టీజీ శ్రీనివాస్,బిస్వ కృష్ణయ్య,రవీంద్ర నాథ్,అర్జునప్పా,మందారం నర్సింహులు,గొర్ల రాము,పరం జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,డీసీపీ శిరీష

## భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర





**షాద్‌నగర్,(ప్రజా వినికిడి):**
షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,డీసీపీ శిరీష,ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలనిఆకాంక్షించారు. అనంతరం భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొని నిర్వాహకులనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ ఛైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,సీఐ సీతారాం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొంకళ్ల చెన్నయ్య,చెంది తిరుపతి రెడ్డి,కృష్ణారెడ్డి,కొమ్ము కృష్ణ,చందు నాయక్,సయ్యద్ ఖదీర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ లోహోటి,తంగడపల్లి శంకర్,మనీష్,మాధవులు యాదవ్, జయప్రకాష్, గంగమణి సత్తయ్య,రవితేజ లింగారెడ్డిగూడ అశోక్,జగదీష్, నీరటి వాసుతో పాటు పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్నారు. రథయాత్ర సందర్భంగా ఆర్టీసీ కాలనీ పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడగా,కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందారు.

# 8 ఏళ్ల రైతుల గోసకు ముగింపు పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## త్వరలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కలెక్టర్ చేతుల మీదుగా పట్టా పాసుపుస్తకాలు ఇస్తామని హామీ

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలో 8 సంవత్సరాల రైతుల గోసకు శాశ్వత పరిష్కారం చూపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు లక్ష్మీదేవుని పల్లి రైతుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామ రైతులు దాదాపు ఎనిమిది సంవత్సరాలుగా (ఆర్ఎస్ఆర్) పెండింగ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూములు రికార్డుల సమస్యలో చిక్కుకుపోవడంతో రైతుల



జీవితాలుఅస్తవ్యస్తమయ్యాయి.తమ సొంత భూమి ఉన్నప్పటికీ పట్టాదారు హక్కులు పూర్తిగా వినియోగించుకోలేక రైతులు అనేక కష్టాలను అనుభవించారు.10 గుంటల భూమి అమ్ముకుని ఇల్లు నిర్మించుకుందామన్నా సాధ్యం కాలేదు. కుమార్తెల పెళ్లిళ్లు చేయడానికి భూమి అమ్ముదామని అనుకున్నా వీలు కాలేదు. బ్యాంకుల్లో రుణాలు తీసుకోలేకపోయారు. వ్యవసాయానికి పెట్టుబడి సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. పిల్లల చదువుల కోసం అవసరమైన డబ్బు సమకూర్చుకోలేకపోయారు. కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డారు. సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యకు పరిష్కారం లభించలేదు.ఈ సమస్యను గతంలో పలువురు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా,మాజీ ఎమ్మెల్యేకు కూడా రైతులు సమస్యను వివరించినప్పటికీ పరిష్కారం కాలేదు.దీంతో రైతులు నిరాశలోనే కాలం గడిపారు.అయితే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న వీర్లపల్లి శంకర్ కు ఈ విషయం తెలియగానే, తనకు ఎన్నో అధికారిక కార్యక్రమాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి స్వయంగా లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి వచ్చి, రైతుల మధ్య చెట్ల నీడలో కూర్చొని అధికారులతో ప్రత్యక్షంగా చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడం రైతుల హృదయాలనుగెలుచుకుంది.రైతుల బాధను తన సొంత బాధగా భావించి, అక్కడికక్కడే అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడంతో పాటు,పసుపుల ప్రశాంత్ కుమార్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా ఫోన్ చేసి,రైతుల సమస్యకు పరిష్కారం లభించింది. త్వరలోనే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అని హామీ ఇచ్చినట్లు పసుపుల ప్రశాంత్ కుమార్ తెలిపారు.ఇన్నేళ్లుగా పరిష్కారం కాని సమస్యను ప్రజల వద్దకే వచ్చి,వారి మధ్య కూర్చొని, మానవత్వంతో స్పందించి పరిష్కార మార్గం చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సేవలను లక్ష్మీదేవునిపల్లి గ్రామ రైతులు జీవితాంతం గుర్తుంచుకుంటారు.రైతుల తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, రైతుల సమస్యలను ఇంత చిత్తశుద్ధితో పరిష్కరిస్తున్న ఆయన మరెన్నో ప్రజాసేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని గ్రామ రైతులందరూ ఆకాంక్షించారు.

# ఆత్మగౌరవ పోరాటంలో అండగా బిఆర్ఎస్

### యాదాద్రి బోర్డు మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వాక్యాలు చేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర హెచ్చరిక





**ఎల్బీనగర్,(ప్రజా వినికిడి):**యాదాద్రి బోర్డ్ మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వాక్యాలు చేసిన జక్కిడి శివ చరణ్ ను బీఆర్ ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే విరసనోళ్ళ శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాలను గౌరవించాల్సిందిపోయి ఇష్టానుసారంగా మాట్లాడడం.. సరైన పద్ధతి కాదన్నారు.ఈ వాక్యాలకు రాష్ట్రం మొత్తం అగ్నిగుండంగా మారిందన్నారు.వెంటనే కాళ్ళు మొక్కి క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు.రాజకీయాల్లో ఇలాంటి మాటలు చెల్లవన్నారు.
ఇలాంటి వాక్యాలు చేస్తే ప్రజలు తోలు తీస్తారన్నారు.ఈశ్వరమ్మ యాదవ్ కు యావత్ తెలంగాణ మొత్తం అండగా వుందన్నారు.సమాజం ఆలోచన చేయాలని తెలిపారు.రాజకీయలో ఓపిక సహనం అవసరమని పార్టీ ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.తండ్రి కొడుకులు ఇద్దరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ధర్నాలు చేపడుతామన్నారు.

# ఎడ్యుకేషన్ జిహాద్ పై బిజెపి ఆగ్రహం

## సైదాబాద్ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

### బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు డిమాండ్

**హైదరాబాద్,జూలై 16(ప్రజావినికిడి):**
'ఎడ్యుకేషన్ జిహాద్' ఉదంతాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి స్పష్టం చేశారు. ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిష్పాక్షికమైన, సమగ్రమైన దర్యాప్తు జరపాలన్నారు. పాఠశాల యాజమాన్యంతో పాటు కారకులైన ప్రతి ఒక్కరిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని రాంచందర్



రావు పేర్కొన్నారు. సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 'ఎడ్యుకేషన్ జిహాద్' తారాస్థాయికి చేరిందంటూ ఆయన మండిపడ్డారు. ఇందుకు పాతబస్తీ సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి కల్మా, సూరా అల్-ఫాతిహాలను చదివి రావాలని హోమ్‌వర్క్‌గా ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్' అని, రేవంత్ చేసిన ఓటు బ్యాంకు, ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల వల్లే ఇలాంటి తీవ్రవాద ఆలోచనలు ఉన్న శక్తులకు తెగింపు పెరిగిందని రాంచందర్ రావు మండిపడ్డారు. తమ బిడ్డ చేత బలవంతంగా కల్మా రాయించడాన్ని గమనించి, పాఠశాల యాజమాన్యాన్ని ధైర్యంగా నిలదీసిన ఆ చిన్నారి తల్లి సాహసాన్ని తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన ఉదంతం వెలుగులోకి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ సదరు పాఠశాల యాజమాన్యంపై ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేవలం ఒక ముస్లిం టీచర్‌ను బాధ్యతల నుంచి తప్పిస్తే సరిపోదని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత స్కూల్ మేనేజ్‌మెంట్‌దేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందువుల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో చెప్పడానికి ఈ ఘటనే ఉదాహరణ అని రాంచందర్ రావు పేర్కొన్నారు. హిందూ విద్యార్థులు, వారి కుటుంబాల భద్రత, ఆత్మగౌరవం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కళ్లు మూసుకుని వ్యవహరిస్తోందని మండిపడ్డారు. హిందూ విద్యార్థులపై వారి మతానికి సంబంధం లేని ప్రార్థనలు, కల్మాలు బలవంతంగా రుద్దడం ఏమాత్రం సహించబోమన్నారు. కొన్ని కాన్వెంట్ స్కూళ్లలో హిందూ విద్యార్థులు బొట్టు పెట్టుకుని రాకూడదని ఒత్తిడి చేస్తూ మతాచారాలకు దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యా సంస్థలు విద్యను అందించాలే తప్ప, విద్యార్థులపై ఏ మతాన్నీ రుద్దే హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ హక్కులను గౌరవించాల్సిన బాధ్యత అన్ని పాఠశాలలపై ఉందన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని రామన్నపేటలో మహాధర్నా

**రామన్నపేట, (ప్రజావినికిడి) :** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో రామన్నపేటలో మహా ధర్నా నాయకులకు పోలీసులకు వాగ్వాదం తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణన్న బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ గారి ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అక్కినపల్లి సైదులు,బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు
రామన్నపేట సుభాష్ సెంటర్లో మహాధర్నా రాస్తారోకో చేశారు విద్యార్థులు వారు మాట్లాడుతూ, విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి,పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. వేలాది కోట్ల రూపాయలు



ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్సుకు సొంతభవనాలు నిర్మించాలి అప్పై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్.కృష్ణన్నకొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్.కృష్ణన్న ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం కార్యదర్శి అక్కెనపల్లి సైదులు,బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు సురేష్,మనీష్, అనిత, లింగస్వామి, వినయ్,వెంకట్, భాస్కర్, రమాదేవి,ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# బూర్గుల గ్రామ అభివృద్ధికి రూ.25 లక్షల నిధులు..

## తొలి విడతగా రూ.8 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఫారుక్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేసిన రూ.25 లక్షల అభివృద్ధి నిధుల్లో భాగంగా రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బూర్గుల గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ హాజరై భూమిపూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ,
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎమ్మెల్యే శంకరన్న ప్రత్యేక చొరవతో బూర్గుల గ్రామానికి వరుసగా అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయని తెలిపారు.ఇటీవల బూర్గుల గ్రామానికి సుమారు రూ.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో కూడిన భారీ ప్రభుత్వ హైస్కూల్ మంజూరు కానుండడం గ్రామ అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ కు గ్రామ ప్రజల తరఫున,ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ



తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బూర్గుల గ్రామానికి రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులు,అదనపు నిధులు తీసుకువచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి కొనసాగుతుందని రాయికల్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుబాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ,
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జన్మించిన బూర్గుల గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇతర గ్రామాల్లో సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసినప్పటికీ, బూర్గుల రామకృష్ణారావు సొంత గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేకమైన అనుభూతిని కలిగించిందని తెలిపారు.
గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ,
బూర్గుల గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.25 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు.అందులో భాగంగా ఈరోజు రూ.8 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఎమ్మెల్యే శంకర్ కు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, సర్పంచ్ల సంఘం ప్రెసిడెంట్ ర్యాకల శ్రీనివాస్,బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, విలేజ్ ప్రెసిడెంట్ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ సర్పంచ్ శివలీల, వార్డు సభ్యులు కవిత, సత్యనారాయణ, స్వప్న, రాజారాం,పవన్ కుమార్,సంతోష్ గౌడ్,హరీశ్వర్,
శేఖర్, జంగమ్మ ,మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తీ క్యాంటిన్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**వాజేడు, జులై 17,(ప్రజావినికిడి):**
మహిళా సంఘాలే మహిళల ఆర్థిక సాధికారతకు బలమైన పునాదిగా నిలుస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం వాజేడు మండలం చీకుపల్లి గ్రామంలోని బోగత జలపాతం వద్ద ఇందిరా మహిళాశక్తి జీవనోపాధుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను మంత్రి దనసరి అనసూయ (సీతక్క) భద్రాచలం శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామనిమహిళా సంఘాలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో ముందుకు సాగాలని సూచించారు. కుట్టు శిక్షణ, యూనిఫారాల తయారీ వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని,
అన్నారు మండలంలో వాజేడు, జగన్నాథపురం, పేరూర్ ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలకు





ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ పొందిన మహిళలకు హాస్టళ్లు, పాఠశాలల యూనిఫారాల కుట్టు పనులను అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నామని,దీంతో మహిళలకు నిరంతర ఆదాయం లభించే అవకాశం ఉంటుందన్నారు. బోగత జలపాతం వంటి పర్యాటక ప్రాంతాల్లో మహిళా సంఘాలు క్యాంటీన్లు,చిరు వ్యాపారాలు, స్థానిక ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు నిర్వహించడం ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.ప్రతి మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. వడ్డీ లేని రుణాలతో పాటు కొనుగోలు కేంద్రాల నిర్వహణ, జీవనోపాధి కార్యక్రమాల్లో మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది గతం కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాల బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డిఆర్డిఏ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..

## ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోరా.? -విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అల్లుకున్న చెట్ల తీగలు..

**శంషాబాద్, (ప్రజావినికిడి):**శంషాబాద్ మండలంలోని చౌదర్ గూడ గ్రామంలో రోడ్డు పక్కన గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు,ఇతర మొక్కల తీగలు ఏపుగా అల్లుకున్నాయి. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి కాలనీ లో దారి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది.వర్షాలు విరివిగా కురుస్తుండడంతో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు,ఇతర మొక్కల తీగలు ఏపుగా అల్లుకోవటంతో వర్షం కురిసినప్పుడల్లా విద్యుత్ సరఫరా అయి మంటలు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రజలు, కాలనీ వాసులు వివిధ పనుల నిమిత్తం ఈ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే రాకపోకలు సాగిస్తున్నారు. ప్రమాదం





పొంచి ఉన్నా అధికారులు పట్టించుకోరా? అని స్థానికులు అన్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# భక్తుల వద్దకే విచ్చేసే భగవంతుడే జగన్నాథుడు

## ధర్మరక్షణకు రథయాత్ర - నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ప్రపంచ ప్రసిద్ధి చెందిన పూరీ శ్రీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,పూరీ జగన్నాథ రథయాత్ర భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.ప్రతి ఏడాది భక్తుల వద్దకే స్వయంగా శ్రీ జగన్నాథుడు విచ్చేసి దర్శనమివ్వడం ఈ మహోత్సవం విశిష్టత అని పేర్కొన్నారు.జగన్నాథుడు, అన్నయ్య బలభద్రుడు, సోదరి సుభద్రాదేవితో కలిసి రథయాత్రగా భక్తులకు దర్శనమివ్వడం భక్తి, సమానత్వం,సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని తెలిపారు. ధర్మానికి విరుద్ధంగా నడిచే శక్తులు చివరికి జగన్నాథుని రథచక్రాల కిందనలిగిపోతాయనే విశ్వాసం భక్తుల్లో ఉందని,ధర్మాన్ని అనుసరించే వారిపై స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.పూరీ జగన్నాథ ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ మహోత్సవం నేడు దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించబడుతోందని తెలిపారు.షాద్‌నగర్‌లో కూడా ఒడిశా రాష్ట్రానికి చెందిన భక్తులు ప్రతి సంవత్సరం రథయాత్ర ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.శ్రీ జగన్నాథ స్వామి అనుగ్రహంతో దేశంలో ధర్మరక్షణ,సమాజంలో శాంతి,ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, నరసింహ గౌడ్,మల్చం మురళి,కౌన్సిలర్ ప్యాటఅశోక్,వంశీకృష్ణ, శ్రీనివాసాచారి, జర్నలిస్ట్ మల్చలం రమేష్,రవి నాయక్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసిన పాలమూరు యూనివర్సిటీ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, అనుబంధ కళాశాలల సంఘం అధ్యక్షుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

## విజన్ ఇండియా2047"జాతీయ సదస్సుకు ఆహ్వానం

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ జి. కిషన్ రెడ్డిని పాలమూరు యూనివర్సిటీ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్.శ్రీనివాస్,పాలమూరు యూనివర్సిటీ అనుబంధ కళాశాలల సంఘం అధ్యక్షుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,ఓఎస్డీ మధుసూధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, ఆగస్టు 7,8 తేదీలలో కాన్హా శాంతివనంలో పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజన్ ఇండియా2047జాతీయ సదస్సుకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ జాతీయ సదస్సుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు,ప్రముఖ విద్యావేత్తలు,విధాన నిర్ణేతలు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొననున్నట్లు ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రికి వివరించింది.ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం,ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అందించిన విశేష సహకారానికి కిషన్ రెడ్డికి ప్రతినిధుల బృందం కృతజ్ఞతలు తెలిపింది.పాలమూరు



యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.100 కోట్ల ప్రత్యేక గ్రాంటు, రూసా పథకం కింద రెండు విడతల్లో రూ.20 కోట్ల చొప్పున నిధులు,పరిశోధనాభివృద్ధికి కేంద్ర పథకాల ద్వారా రూ.10 కోట్లకు పైగా,సామాజిక న్యాయ అలాగే సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా రూ.16 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం ద్వారా యూనివర్సిటీ అభివృద్ధికి విశేషంగా తోడ్పడిందని తెలిపారు.

**నిధుల మంజూరులో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ**

వెనుకబడిన పాలమూరు జిల్లా అభివృద్ధిపై కిషన్ రెడ్డికి మొదటి నుంచే ప్రత్యేక శ్రద్ధ ఉందని, యూనివర్సిటీతో పాటు రహదారులు,మౌలికవసతులు, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు కేంద్ర నిధులు తీసుకురావడంలో ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్.శ్రీనివాస్ ని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించి,యూనివర్సిటీ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇంజినీరింగ్ విభాగం ప్రారంభించడం,నూతన విద్యా కార్యక్రమాలను ప్రవేశపెట్టడం, పరిశోధన రంగాన్ని బలోపేతం చేయడం,విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు.పాలమూరు యూనివర్సిటీ జాతీయ స్థాయిలో మరింత అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఏం పాపం చేశారని పాలమూరు జిల్లా సిద్ధాపూర్ ప్రాంత ప్రజలకు ఈ శిక్ష..?

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన..**
**ఎంపీ డీకే అరుణ**
**సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమానికి బీజేపీ అండగా ఉంటుంది**
**డంపింగ్ యార్డు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి..**
**స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధ్యత వహించాలి. నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతు తెలుపుతూ మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణ సిద్ధాపూర్ గ్రామాన్ని సందర్శించారు. బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,ఎల్‌హెచ్‌పీఎస్ జేఏసీ నాయకులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు రాంబల్ నాయక్,మిట్టు నాయక్,కాంగ్రెస్ జేఏసీ నాయకులుప్రభాకర్,శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ జేఏసీ నాయకులుసత్యనారాయణ,బాలయ్య,శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్‌లు,వార్డు సభ్యులు, రైతులు,మహిళలు,యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, ఏం పాపం చేశారని పాలమూరు జిల్లా సిద్ధాపూర్ ప్రజలకు ఈ శిక్ష విధిస్తున్నారు.? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.ప్రజల అభిప్రాయాలను పూర్తిగా విస్మరించి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు.సిద్ధాపూర్ ప్రజల న్యాయమైన ఉద్యమానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాస్తానని,అవసరమైతే కేంద్ర ప్రభుత్వ దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలిస్తానని తెలిపారు.ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఉద్యమం విజయం సాధించే వరకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిమాట్లాడుతూడంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని,అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధ్యత వహించి ప్రభుత్వం చేత ఈ నిర్ణయాన్ని రద్దు చేయించాలని కోరారు.

షాద్‌నగర్ ప్రాంతం ఇప్పటికే పరిశ్రమల కారణంగా కాలుష్య సమస్యలను ఎదుర్కొంటోందని ఇలాంటి పరిస్థితుల్లో పచ్చని వ్యవసాయ భూములు, జనావాసాల మధ్య డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం ప్రజల ఆరోగ్యం,పర్యావరణం,భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు.ఈ ఉద్యమం కేవలం సిద్ధాపూర్ గ్రామానిదే కాకుండా మొత్తం ప్రాంత ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగించాలని,భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకుఅనుగుణంగా డంపింగ్ యార్డు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమాన్ని విజయవంతం చేసేందుకు ఎంపీ డీకే అరుణ చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి



తీసుకురావాలని జేఏసీ తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్ గౌడ్, నరసింహ గౌడ్,శ్రీనివాస్,ప్యాట అశోక్,వంశీకృష్ణ,రవి నాయక్, మోహన్ సింగ్,మహేందర్ రెడ్డి,మంగలి రమేష్,హరికృష్ణ,శ్రీధర్ చారి,ప్రతాప్ రెడ్డి జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ ధర్నాలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,
రైతులు, యువకులు,మహిళలు,ఎస్టీ తండాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని డంపింగ్ యార్డు ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# లాలాగూడకు కొత్త సిఐ

## ఎస్‌హెచ్‌వోగా బి.రవి కిరణ్ బాధ్యతలు

**స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం**



**సికింద్రాబాద్,(ప్రజావినికిడి):** లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)గా బి.రవి కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో అబ్దుల్‌గంజ్‌లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన ఆయన,నేర నియంత్రణలో క్రమశిక్షణతో పనిచేసే అధికారిగా గుర్తింపు పొందారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్‌హెచ్‌వో బి. రవి కిరణ్ మాట్లాడుతూ, లాలాగూడ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను అమలు చేస్తామని,నేరాల నియంత్రణతో పాటు ట్రాఫిక్, ప్రజా సమస్యల పరిష్కారంపై కూడా దృష్టి సారిస్తామని చెప్పారు.స్టేషన్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.కొత్త ఎస్‌హెచ్‌వో బాధ్యతలు స్వీకరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో మమేకమై పనిచేసే అధికారిగా ఆయన పేరున్నందున లాలాగూడలో పోలీసింగ్‌కు కొత్త ఊపు వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సీఎం ఫండ్ ద్వారా ఎల్ ఓసి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ నందు నివాసం ఉండే మంజుల వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి వారి చికిత్సకు అవసరమైన వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా దరఖాస్తు చేయించారు. దానికి గాను రూ.2 లక్షల ఎల్.ఓ.సీ.(ఎల్ ఓ సి) మంజూరు కాగా,ఆ చెక్కును బాధిత అన్న రాజు కు అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సేవ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది పేద కుటుంబాలకు సహాయం చేసే అవకాశం లభించిందన్నారుఅనంతరం బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ అక్క ఆరోగ్య సమస్య విషయంలో సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.మా అక్క చికిత్స కోసం చెక్కు అందించడంలో ఆయన చూపిన మద్దతు జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,యాదశంకర్,ముద్ద కళ్యాణ్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత భారీ మహాధర్నా..

## నిరుద్యోగులపై లాఠీచార్జీ..

## పరామర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి






**నాగోల్,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 19 వేల పోలీస్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, "5000 వద్దు- 19000 ముద్దు" అనే నినాదంతో దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగ యువత భారీ మహాధర్నా నిర్వహించారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లను శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా నిరుద్యోగులపై లాఠీచార్జీ చేయడం జరిగింది.ఈ విషయాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నాలు మానుకుని నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ప్రసన్న హరికృష్ణ,కిరణ్ నిరుద్యోగులను అరెస్టు చేసిన నాగోల్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి వారికి సంఘీభావం ప్రకటించి మద్దతు తెలపడం పట్ల నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీస్ పోస్టులతో పాటు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా, వేగవంతంగా భర్తీ చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగుల జేఏసీ నాయకులు ఇంద్రా నాయక్, ఆకాష్,శంకర్, శింబు కుమార్ నాయక్,సింధూ రెడ్డి,రమేష్,చెర్రీ, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నా ఫోటోలు తీయకండి ప్లీజ్: మౌనీరాయ్



బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై ఆసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు. 'నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా' అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి. కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.

--------------

# ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న

## రిలీజ్ డేట్‌తో పాటు పోస్టర్ విడుదల




ప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మహాప్రభు జగన్నాథ్ విడుదలపై స్టే

## నేడు విచారించనున్న సుప్రీం కోర్టు




ఎ లీ యానిమేషన్స్ సంస్థ నిర్మించిన మహాప్రభు జగన్నాథ్ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయాల్సి ఉన్నది. కానీ ఆ ఫిల్మ్ రిలీజ్‌పై ఒడిశా హైకోర్టు స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ఇవాళ వెల్లడించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. యానిమేషన్ ఫిల్మ్‌లో జగన్నాథుడి పాత్రను చిత్రీకరించిన విధానంపై న్యాయ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఒడిశా హైకోర్టు తన తీర్పులో చెప్పింది. మహేశ్ కుమార్ సాహూ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ సినిమా రిలీజ్‌పై స్టే విధించింది. పిల్ దాఖలు చేసిన వారిలో పూరి ఆచార్య డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉమాశంకర్ ఆచార్య కూడా ఉన్నారు. ఒడిశాలో చిత్ర ప్రదర్శన ఆపేయాలని, ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ ఇచ్చిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఒడిశా కోర్టులో పిటీషన్ వేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, డైలాగ్‌లు, సాహసాలు, యుద్ధ సన్నివేశాలు చూపించిన తీరును తప్పుపట్టారు. ఆ సన్నివేశాలన్నీ స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు పిటీషన్‌లో అభ్యంతరాలు తెలిపారు.

# నన్ను ధైర్యంగా నిలబెట్టింది నా భార్యనే : అఖిల్

మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ తన కుటుంబం గురించి మాట్లాడారు. నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు' అని అఖిల్ చెప్పారు. ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. 'ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తానని అన్నారు.

----------



# డబ్బుల కోసమే సినిమాల్లోకి వచ్చా..

## ఒకప్పుడు కూలీ పని కూడా చేశా: విజయ్ సేతుపతి



సినిమా పరిశ్రమలో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా, కేవలం తన అద్భుత నటనతో 'మక్కల్ సెల్వన్' (ప్రజల నటుడు)గా ఎదిగిన విజయ్ సేతుపతి.. తమిళ, తెలుగు ప్రేక్షకులలో సంపాదించుకున్న గుర్తింపు ప్రత్యేకమైనది. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆయన తన చిన్ననాటి కష్టాలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి పంచుకున్న విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి."చిన్నప్పుడు మా కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేది. మా నాన్న మా కోసమే చాలా అప్పులు చేశారు. అవి తీర్చలేక సతమతమయ్యేవాళ్లం. కొన్నిసార్లు అప్పులవాళ్లు మా ఇంటిపైకి గొడవకు వచ్చేవారు. ఆ సమయంలో మా నాన్న ఒంటరిగా బాధపడకూడదని నేను ఎప్పుడూ ఆయన పక్కనే కూర్చునేవాడిని" అని సేతుపతి గుర్తుచేసుకున్నారు.ఎన్ని కష్టాలున్నా ప్రతిరోజు రాత్రి 9.30 గంటలకు నాన్న బుల్లెట్ బండిపై వస్తూ ఫ్రైడ్ రైస్ తెచ్చేవారని, కుటుంబమంతా కలిసి దాన్ని పంచుకుని తినే ఆ క్షణాలు తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలని చెప్పారు. నటుడు అవ్వాలనేది విజయ్ సేతుపతి లక్ష్యం కాదట. కేవలం కుటుంబ బాధ్యతలు, డబ్బుల కోసమే ఆయన రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టారు. సినిమాల్లోకి రాకముందు ఆయన స్కూల్ రోజుల్లో కూలీ పనికి వెళ్లారు. ఆ తర్వాత రిటైల్ స్టోర్‌లో సేల్స్‌మ్యాన్‌గా, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో క్యాషియర్‌గా, ఫోన్ బూత్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత దుబాయ్ వెళ్ళి అక్కడ అకౌంటెంట్‌గానూ ఉద్యోగం చేశారు.దుబాయ్ నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత నాటక రంగానికి చెందినవారితో ఏర్పడిన పరిచయమే విజయ్ సేతుపతి జీవితాన్ని మలుపు తిప్పింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ.. 'తెన్మేర్కు పరువకాట్రు' చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత 'సూదు కవ్వమ్', 'విక్రమ్ వేద', 'పిజ్జా', 'మహారాజా' వంటి విలక్షణమైన చిత్రాలతో స్టార్ హీరోగా నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా నటించిన 'ట్రైన్', 'స్లమ్ డాగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# కష్టాలు లేనిది ఎవరికి?

## : నటుడు 'శుభలేఖ' సుధాకర్



'శుభలేఖ' సుధాకర్ .. విభిన్నమైన పాత్రలకు కెరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తారు. ఇటు సినిమాలలోను .. అటు సీరియల్స్ లోను ఎన్నో విలక్షణమైన పాత్రలను పోషించి మెప్పించినవారాయన. తాజాగా ' సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "మొదటి నుంచి కూడా నటన అంటే చాలా ఇష్టంగా ఉండేది. అదే నన్ను సినిమాల వైపుకు నడిపించింది. 'శివ' సినిమా తరువాత చాలా గ్యాప్ వచ్చింది. ఆ సమయంలో నేను చాలా ఇబ్బందిపడ్డాను. ఏం చేయాలో .. ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి అది" అని అన్నారు."జీవితంలో కష్టాలు లేనివారంటూ ఎవరూ ఉండరు. ఎవరికి ఉండవలసిన కష్టాలు వారికి ఉంటూనే ఉంటాయి. అలా ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిలబడ్డాను. అందువలన నాకు ఆకలి బాధ తెలుసు. ఎవరైనా ఆకలి అంటే.. సాయం చేయకుండా ఉండలేను. అలా ఎంతోమందికి సాయం చేసినవాడిని నేను. అయితే కొంతమంది దానిని అవకాశంగా తీసుకుంటున్నారని గ్రహించిన తరువాత, అవసరం ఏమిటనేది తెలుసుకున్న తరువాతనే సాయం చేయడం మొదలుపెట్టాను" అని చెప్పారు. 'ఒకానొక సమయంలో సినిమాలలో పూర్తిగా అవకాశాలు తగ్గినప్పుడు టీవీ సీరియల్స్ నాకు అన్నం పెట్టాయి. అందువలన నేను వాటితోనే బిజీ అయ్యాను. ఈ మధ్య కాలంలో మళ్లీ సినిమాలలో మంచి వేషాలు పడుతున్నాయి. అందుకు చాలా సంతోషంగా ఉంది. టీవీ .. సినిమా అనే వాటిని నేను వేరుగా చూడను. నటుడిగా ముందుకు వెళుతున్నానా లేదా అనేది మాత్రమే చూస్తాను. నేను భగవంతుడిని బలంగా నమ్ముతాను. మన ప్రయత్నం మంచిదైతే .. అందులో నిజాయితీ ఉంటే ఆయన సాయం తప్పకుండా అందుతుంది" అని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613